بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 33

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

18 మొహర్రం 1438 హి.ఖ, 20 ఇఖా 1395, హి.శ, 20 అక్టోబర్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**ఎవరైతే నన్ను విశ్వసించరో వారు అల్లాహ్ తాలాను అతని ప్రవక్తలను కూడ విశ్వసించరు. ఎందుకనగా నన్ను గూర్చి అల్లాహ్ మరియు అతని ప్రవక్త భవిష్యవాణులు కలవు......., అల్లాహ్ తాలా, అతని ప్రవక్త వాణిలను అంగీకరించని మరియు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను తిరస్కరించు వారు, కావాలనే అల్లాహ్ తాలా నిదర్శనములను రద్దుపర్చిన వారగును. వందల నిదర్శనములను తిలకించి కూడ నన్ను మోసగాడిగా భావించు వ్యక్తి ఏ విధముగా విశ్వాసుడగును?.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

6వ ప్రశ్న: హుజూర్, కలిమ పఠించువారిని, ఖిబ్లా వైపు ముఖము త్రిప్పు వారిని అవిశ్వాసులుగా పేర్కొనడం సమంజసం కాదని మీరు వందల చోట్ల వ్రాసినారు. ఈ ప్రకారంగా మిమ్ములను తిరస్కరించి అవిశ్వాసులుగా ముద్రించబడిన విశ్వాసులు కేవలం మిమ్ములను స్వీకరించనంత మాత్రమునే వారు అవిశ్వాసులు కాదని తేటతెల్లమవుతుంది. కాని మీరు నా సందేశం ఆలకించిన వారిలో ఏ ఒక్కరు కూడ నన్ను స్వీకరించకున్నను వారు ముసల్మానులు కాదని అబ్దుల్ హకీం ఖాన్‌కు లేఖలో వ్రాసారు. ఈ ప్రకటణలో గత ప్రకటనలో విభేధములు కలవు. అనగా తర్యాకుల్ ఖులూబ్ వంటి పుస్తకాలలో నన్ను స్వీకరించకున్నను ఎవరు అవిశ్వాసులుగా ముద్రించబడరని వ్రాసినారు, కాని నేడు నన్ను స్వీకరించని వారు అవిశ్వాసులని ప్రకటిస్తున్నారు.

సమాధానం: అవిశ్వాసులను, స్వీకరించని వారిని మీరు రెండు వర్గాల మానవులుగా పేర్కొనడం ఆశ్చర్యమును కల్గిస్తున్నది. వాస్తవానికి అల్లాహ్ దృష్టిలో వారిరువురు ఒకే వర్గమునకు చెందినవారు. ఎందుకనగా ఒక వ్యక్తి నన్ను స్వీకరించనిచో అతడు నన్ను స్వీకరించక పోవుటకు గల కారణం అతడు నన్ను అసత్యవంతుడిగా భావించడం. కాని అల్లాహ్ తాలాపై నింద మోపువాడు అందరికన్న పెద్ద అవిశ్వాసుడని అల్లాహ్ తాలా పేర్కొనడం జరిగినది. అతడు ఈ విషయంను " **ఫమన్ అజ్‌లము మిమ్మ నిఫ్తర అల ల్లాహి కజిబ అవ్ కజ్జబ బి ఆయాతిహి** " ( యూనూస్ 18) రూపంలో తెలుపెను. అనగా అవిశ్వాసులలో పెద్ద అవిశ్వాసులు ఇరువురె గలరు. ఒకరు అల్లాహ్ తాలాపై నింద మోపువారు1, మరొకరు అతని సూక్తులను తిరస్కరించువారు. కావున నేను ఒక తిరస్కరించు వాని దృష్టిలో అల్లాహ్ పై నింద మోపినాను. ఈ విధానంలో నేను ఒక సాధారణ అవిశ్వాసుడనే కాకుండా అందరి కన్న పెద్ద అసత్యవాదిని. ఒకవేళ నేను అసత్యవాదిని కానిచో అల్లాహ్ తాలా ఈ సూక్తిలో తెల్పినట్లుగా ఆ అవిశ్వాసం అతనికే వర్తించును. అంతేగాకా ఎవరైతే నన్ను విశ్వసించరో వారు అల్లాహ్ తాలాను అతని ప్రవక్తలను కూడ విశ్వసించరు. ఎందుకనగా నన్ను గూర్చి అల్లాహ్ మరియు అతని ప్రవక్త భవిష్యవాణులు కలవు. అనగా చివరి కాలంలో నా సమాజంలోనే మసీహ్ మౌవూద్ అవంతరించునని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి, అంతేగాకా ఈ ప్రపంచములో తనువు చాలించి పరలోకము చేరుకున్న ప్రవక్తల సమూహంలో, అది కూడ అమరత్వం పొందిన యహయ్య వద్ద రెండవ ఆకాశంపై మరియమ్మ కుమారుడైన ఏసును నేను పరలోక పర్యటణ (మేహరాజ్ ) లో చూసినానని కూడ హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. మరియమ్మ కుమారుడైన ఏసు పరమపదించినాడనే విషయాన్ని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ విపులీకరించడం జరిగినది. ఆపై నా సత్య నిదర్శనం కోసం అల్లాహ్ తాలా మూడు లక్షలకు పైగా ఆకాశ నిదర్శనాలను బహిర్గతము చేయడమైనది. ఒకే రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణం పట్టినది. కావున అల్లాహ్ తాలా, అతని ప్రవక్త వాణిలను అంగీకరించని మరియు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను తిరస్కరించు వారు, కావాలనే అల్లాహ్ తాలా నిదర్శనములను రద్దుపర్చిన వారగును. వందల నిదర్శనములను తిలకించి కూడ నన్ను మోసగాడిగా భావించు వ్యక్తి ఏ విధముగా విశ్వాసుడగును?. ఒకవేళ అతడే విశ్వాసుడైనచో అతని దృష్టిలో నేను దేవునిపై నింద మోపినందున అసత్యవంతుడిగా, ఒక మోసగాడిగా కనిపించెదను. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపుచున్నాడు. " **కాల తిల్ అహరాబ్ ఆమన్న, కుల్ లం తూమినూ వలా కిన్ కూలూ అస్లమ్‌నా వలమ్మ యద్‌కులిల్ ఈమాను ఫీ కులూబికుం** " (అల్ హుజ్‌రాత్:15) అనగా అరబ్ ప్రాంతపు ఆదివాసులు మేము విశ్వసించామని ప్రకటిస్తున్నారు. మీరు విశ్వసించలేదని, మీరు కేవలం విధేయతను చూపించినారని విశ్వాసం ఇంకా మీ హృదయాలలో చేరలేదని వారికి నీవు తెలుపుము. కావున విధేయతను చూపించువారిని అల్లాహ్ తాలా విశ్వాసులుగా భావించడు. భాహ్యంగానే అల్లాహ్ సూక్తులను తిరస్కరించడమే కాకుండా, భూమ్యాకాశములో బహిర్గతమైన వేల దైవ నిదర్శనములను చూసి కూడ నన్ను తిరస్కరించుటకు వెనుకాడని వారు అల్లాహ్ దృష్టిలో ఏ విధముగా విశ్వాసులు అనబడుదురు?. అంతేగాకా ఒకవేళ నేను మోసగాడిని కాకుండా సత్యవంతుడినే అయినచో అట్టి పరిస్థితులలో నన్ను తిరస్కరించుట, వ్యతిరేకించుట అవిశ్వాసం అనబడుననే అభిమతంను కూడ వారు కల్గి యున్నారు. ఈ విధముగా వారు నన్ను ధిక్కరిస్తు తమపై వారంతట వారే అవిశ్వాసపు ముద్రవేసుకున్నారు. ధర్మ శాస్త్ర సిద్ధాంతము ప్రకారము ఒక విశ్వాసుడిని అవిశ్వాసుడనే వాడు స్వయంగా అవిశ్వాసుడగును. సుమారు రెండు వందల మంది మౌల్వీలు నన్ను అవిశ్వాసుడిగా నిర్ధారిస్తూ, నాపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టిరి. వారి తీర్మాణం ప్రకారం కూడ ఒక విశ్వాసిని అవిశ్వాసుడని, ఒక అవిశ్వాసుడిని విశ్వాసియని తెలుపువాడు స్వయంగా అవిశ్వాసియగుననే నిరూపన గలదు. ఇప్పుడు ఈ జబ్బుకు సులువైన చికిత్స ఏమిటనగా ఒకవేళ సాధారణ ప్రజలలో విశ్వాసం, నమ్మకం ఉన్నచో, వారు దాంభికులు కానిచో అట్టి వారందరు ఒక ముస్లింను అవిశ్వాసుడని పేర్కొనందున ఆయా మౌల్వీలలో ఒక్కొక్కరిపై పేరు పేరున వారు అవిశ్వాసులని ఒక పెద్ద ప్రకటణను ప్రచురించాలి. అప్పుడే వారు నిజమైన ముస్లింలని నేను భావించెదను. నిబంధన ఏమిటనగా వారిలో దాంభికత్వం ఉండకూడదు. దైవం నుండి ప్రదర్శింపబడిన భావ్యా నిదర్శనములను వారు తిరస్కరించకూడదు. అలా కానిచో అట్టి వారిని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. " **ఇన్నల్ మునాఫికీన ఫిద్దర్కిల్ అస్‌ఫలి మినన్నారి** " (అన్నిసా: 146) అనగా దాంభికులు నరకంలో క్రింది స్థాయిలో పడవేయ బడుదురు. హదీస్‌లో కూడ ఈ విషయమును గూర్చి ఈ విధముగా గలదు. " **మా జానా జానిన్ వహువ మోమినున్ వమా సరక సారికున్ వహువ మోమినున్**"2 అనగా ఏ వ్యభిచారి కూడ వ్యభిచారం వీడనంత వరకు విశ్వాసి కాలేడు. ఏ దొంగ కూడ దొంగతనం వీడనంత వరకు విశ్వాసి అనబడడు. కావున ఒక దాంభికుడు దాంభికమును వీడకుండా ఏ విధముగా విశ్వాసుడు కాగలడు. ఒక వ్యక్తిని అవిశ్వాసుడని పేర్కొన్నచో పేర్కొన్నవాడే అవిశ్వాసుడగుననే సిద్ధాంతము ఒకవేళ సరి కాకున్నచో సరికాదనే మీ మోల్వీల ఆదేశమును నాకు చూపించగలరు. దానిని నేను స్వీకరించెదను. ఒకవేళ వారు అవిశ్వాసులే అయినచో 200 మంది మోల్వీల పేరు పేరున అవిశ్వాస ప్రకటణను ప్రచురించవలెను. ఆ తరువాత కూడ నేను వారి ఇస్లాంను అనుమానించినచో అది నాపై నిషేదితమగును. నిబంధన ఏమిటనగా వారిలో దాంభికత్వపు బీజము ఉండకూడదు3.

---

1 దౌర్జన్యుడనగా ఇచట అవిశ్వాసుడని అర్థం. ఇందులో గల ఆంతర్యము ఏమిటనగా అసత్యవంతుడికి భిన్నముగా అల్లాహ్ తాలా గ్రంధాలను తిరస్కరించు వారిని దౌర్జన్యులుగా నిర్ధారించడం జరుగుతుంది. అంతేగాకా అల్లాహ్ తాలా గ్రంధాలను తిరస్కరించు వాడు నిస్సంకోచంగా అవిశ్వాసుడే. కావున నన్ను స్వీకరించని వ్యక్తి నన్ను అసత్యుడిగా భావించి నేను అవిశ్వాసుడనని ప్రకటించును. అందువలనే నాపై అవిశ్వాస అభియోగం మోపినందున మీరే అవిశ్వాసులు.

2 సహీ బుఖారిలో ఈ అర్థమునిచ్చే మరో ఉల్లేఖనం ఈ విధముగా కలదు. లా యుజిని అజ్జాని హీన యుజీని వహువ మోమినున్ వలా యస్‌రిక్ హీన యుస్‌రికు వ హువ మోమినున్.

3 అవిశ్వాసున్ని విశ్వాసుడని ప్రకటించినచో ప్రకటించిన వాడు అవిశ్వాసియగునని నేను తెలుపినాను. ఎందుకనగా వాస్తవానికి అవిశ్వాసుడి అవిశ్వాసాన్ని ఆ వ్యక్తి ఖండిస్తున్నాడు. అంతేగాకా నన్ను అవిశ్వాసుడని పేర్కొన వారందరిని నన్ను విశ్వసించని వారందరు విశ్వాసులని నమ్ముతున్నారు. కావున నేను ఇప్పుడు కూడ ఖిబ్లా వైపు ముఖం త్రిప్పు వారిని అవిశ్వాసులని పేర్కొనడం లేదు. కాని వారే ముందు నడుస్తు, వారి హస్తముల ద్వారనే అవిశ్వాస అభియోగం జనించినప్పుడు వారిని విశ్వాసులని నేను ఎలా నమ్మగలను.

( రూహాని ఖజాయిన్ సంపుటి 22, హఖీ ఖతుల్ వహి పుట 167-169)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

షిఫాఅత్ అను పదం షిఫా అనే పదం నుండి వెలువడింది. ఈ పదం భార్య కొరకు ఉపయోగించడమైనది. కావున ఏ వ్యక్తి అయితే స్వాభావికముగా మరో వ్యక్తి యొక్క జోడి అగునో ఆ వ్యక్తి తన జోడి గుణాలలో తప్పక భాగస్వామి అగును. ఈ నిబంధననే అనుసరిస్తు సృష్టి కొనసాగుచున్నది. అనగా మానవ సంతానం మానవుని నుండే సామర్ధ్యములను గ్రహించును. గుర్రపు సంతానం గుర్రము నుండే సామర్ధ్యములను గ్రహించును. మేక సంతానం మేక నుండే సామర్ధ్యములను గ్రహించును. ఈ ఉత్తరాధి కారంనకు గల మరో నామమే షిఫాఅత్ అనే పదముగా రూపాంతరము చెందినది. ఎందుకనగా వాస్తవానికి షిఫాఅత్ యొక్క మూలం షఫా అనగా జోడి. కావున భాగస్వామి నుండి లాభము పొందడమనేది అనగా ఏవ్యక్తి యొక్క భాగస్వామ్యం నుండి లాభము పొందగోరుచున్నారో, లేదా అతని స్వభావపు అనుబంధమును పొందగోరుచున్నారో తద్వారా ఏ స్వభావమేతే ఆ వ్యక్తికి ఇవ్వబడినదో వారి స్వభావమునకు కూడ అదే లభించవలెను అను సిద్ధాంతం పైనే ఆధారపడి యున్నది. ఏ విధముగానైతే ఈ అనుబంధము ఈశ్వర దత్తము వలన మానవుని స్వభావంలో ఆది నుండే ఉన్నదో అనగా ఒక మానవుడు ఇతర మానవుని యొక్క భాగం, ఆ విధముగానే వృత్తి పరంగా కూడ ఈ అనుబంధము వృద్ధి చెందును. అనగా ఒక వ్యక్తికి తనలో ఉన్న మానవాళి పట్ల స్వభావికపు ప్రేమ, స్వాభావిక కనికరము అభివృద్ధి కావలెననే కోరిక ఉన్నచో అతని స్వాభావిక సామర్ధ్యమును, అనుకూలతను బట్టి వృద్ధి చెందును. దీని పైనే ప్రేమ తరంగాల సమర్ధత కూడ ఆధారపడి యున్నది. అనగా ఒక వ్యక్తి మరో వ్యక్తిని ఎంత గాఢంగా ప్రేమించుననగా అవతల వ్యక్తిని చూడనిచో అతనికి తృప్తి కల్గదు. చివరికి అతని గాఢమైన ప్రేమ అవతలి వ్యక్తి హృధయంపై ప్రభావం చూపును. అంతేగాక ఏ వ్యక్తి మరేవరినైన అతి గాఢంగా ప్రేమించినచో , ఆ వ్యక్తి పరిపూర్ణంగా, నిజాయితిగా అతని క్షేమాణ్ణి కోరుకుంటాడు. అందువలనే ఈ వ్యవహారాన్ని పిల్లల విషయంలో వారి తల్లుల నుండి తిలకించవచ్చును, మరియు అనుభూతిని పొందవచ్చును.

కావున మధ్య వర్తిత్వమునకు ప్రాథమిక సూత్రం ఈ ప్రేమనే, అందుకే ఆ ప్రేమతో స్వాభావిక అనుబంధము మమేకము కావలెయును ఎందుకనగా స్వాభావిక అనుబంధము యొక్క పరిపూర్ణమైన ప్రేమలేనిచో మధ్య వర్తిత్వమునకు గల నిబంధన పూర్తి కాలేదు. ఈ అనుబంధాన్ని మానవ స్వభావంలో ఉధ్భవింప జేయుటకు అల్లాహ్ తాల హవ్వాను వేరుగా సృష్టించలేదు. కేవలం ఆదం యొక్క ప్రక్క ఎముకల నుండే సృష్టించడం జరిగినది. ఖుర్‌ఆన్‌లో తెల్పిన విధముగా అనగా ఆదమ్ యొక్క అస్థిత్వము నుండే మేము అతని జోడిని సృష్టిండం జరిగినది. ఆమే హవ్వా. (అన్నిసా;2) తద్వారా ఆదమ్ యొక్క ఈ అనుబంధము హవ్వా మరియు అతని పిల్లలపై కల్పితమైనదిగా కాకుండా స్వచ్ఛమైనదై ఉండును. అంతేగాక ఇది ఆదమ్ సంతానానికి అనుబంధము మరియు ధయానుకూలతలకు అభ్యుధయమగును. ఎందుకనగా సహజ సిద్ధమైన బాంధవ్యాలు పరస్పరం అనుకూలంగా ఉంటాయి. అసహజ సిద్ధమైన బాంధవ్యాలలో అభ్యున్నతి ఉండదు. ఎందుకనగా వారిలో సహజ సిద్ధమైన పరస్పర అనుకూలత ఉండదు. ఏమైనప్పటికి, అల్లాహ్ తాలా ఈ విధముగా రెండు రకాల అనుబంధాలను ఒకటి ఆదమ్ మరియు అల్లాహ్, రెండవది ఆదమ్ మరియు మానవుల మధ్య ఉండవలసినవి, ప్రకృతి సహజంగా సృష్టించడం జరిగినది,

కావున ఈ ఉపన్యాసం వలన తెలుపునది ఏమనగా పరిపూర్ణ మానవుడిగా( ఎవరైతే మధ్యవర్తిత్వమునకు అర్హులో) ఆ వ్యక్తినే నిర్ధారించగలము ఎవరైతే ఈ రెండు అనుబంధముల నుండి పరిపూర్ణ భాగాన్ని సేకరించుదురో. మరే వ్యక్తి కూడ ఈ రెండు అనుబంధముల నుండి భాగము పొందకుండ పరిపూర్ణ వ్యక్తి కాజాలడు. అందు కోసమే ఆదమ్ తదుపరి ఆ పరంపరనే ఆతడి విధానం పైనే కొనసాగినది. అనగా మధ్యవర్తి కాగల పరిపూర్ణ మానవునిలో ఈ అనుబంధాలు తప్పని సరిగా ఉండవలెను. అనగా ఒక అనుబంధములో వారికి దైవాత్మ లభిస్తుంది , దానివలన అల్లాహ్ వారిలో ఎంతగా మమేకమై పోతాడనగా దేవుడు వారిలోనే కలిసి పోయాడు అనే నమ్మకం కల్గుతుంది. రెండో అనుబంధము ఏమిటనగా మానవ జీవితానికి అనుకూలమైనటువంటి ఆ జోడి, అనగా హజ్రత్ ఆదమ్ మరియు హవ్వాలో పరస్పరం ప్రేమాభిమానాలు రంగరించబడినవి అందుకే వారిలోనే ఈ ప్రేమను ఇతరుల కన్న అధికముగా ప్రకాశింప జేయడమైనది. ఈ ప్రోద్భలము వలనే వారికి వారి జీవిత భాగస్వామిపై ఆసక్తి కల్గినది. మానవుల పట్ల వారికి అభిమానం ఉన్నదనుటకు ఇదియే ప్రథమ నిదర్శనం. మరియు ఈ అంశంనే ఒక హదీస్ కూడ నిర్ధారిస్తుంది. దాని పదాలు ఈ విధముగా కలవు, **ఖైరుకుం ఖైరుకుం బి అహలి** అనగా మీ అందరిలో ఏవరైతే వారి శ్రీమతికి మేలు చేయుదురో వారే మానవాళికి ఎక్కువగా మేలు కల్గించె వారగుదురు. కాని ఎవరైతే తన భార్యను హింసిస్తూ, దుర్మార్గమును అవలంభించెదరో వారు ఇతరులకు మేలు చేయుదురని ఆశించలేము. ఎందుకనగా అల్లాహ్ తాలా ప్రథమముగా ఆదమును సృష్టించి, అందరి కన్న ముందుగానే ఆదమ్ యొక్క ప్రేమకు ప్రతి రూపకంగా అతని భార్యనే సృష్టించడం జరిగినది. కావున ఏవ్యక్తి అయితే తన భార్యను ప్రేమించడో, లేదా ఎవరికైతే స్వయంగ భార్య ఉండదో అతడు పరిపూర్ణ మానవుడిగా పేర్కొను స్థాయి నుండి దిగజారిన వాడగును. అంతేగాక మధ్యవర్తిత్వము లోని రెండు నిబంధనలలో ఒకటి కనుమరుగయ్యెను. అందు కోసమే ఒకవేళ వారిలో శీలం ఉన్నప్పటికి వారు మధ్యవర్తిత్వమునకు అర్హులు కారు. కాని ఎవరైతే వివాహం చేసుకుందురో వారు తమకోసం మానవాళి ఆప్యాయతకు పునాది వేసుకొనిన వారగుదురు. ఎందుకనగా కేవలం భార్య వలనే అనేక బంధుత్వములు ఏర్పడును. మరియు పిల్లలు కల్గుదురు. వారికి భార్యలు వచ్చేదరు. ఈ విధముగా పిల్లలకు మామలు, అమ్మమ్మలు, తాతలు. మే॥ వారు ఏర్పడుదురు. ఈ విధముగా అట్టి వ్యక్తి తనంతట తానే ప్రేమానురాగాలకు అలవాటు పడిపోవును. అతని ఈ అలవాటు యొక్క పరధి క్రమక్రమముగా వృద్ధి చెంది అందరికి తన ఆప్యాయతను పంచు స్థాయికి చేరును. కాని ఎవరైతే జోగీల జీవితంను గడుపెదరో వారికి ఈ అలవాటును వృద్ధి చేయు అవకాశం ఏమాత్రం లభించదు. అందుకోసమే వారి హృదయాలు కఠినంగా మరియు ఎండమావిలా మారుతాయి.

(అస్మతుల్ అన్బియా అలైహిస్సలాం రుహాని ఖజాయిన్, సంపుటి 18, పుట 659-661)

❁❁❁❁❁

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గ దర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యి ఖాదియాన్)*

# జుమా ప్రసంగము

ప్రపంచమునకు వచ్చిన ప్రతి వ్యక్తి ఏదో ఒకరోజున ఈ ప్రపంచమును వీడి వెళ్లిపోవును. ఈ ప్రపంచములో ఏదియు శాశ్వతము కాదు. అల్లాహ్ వారిని తన వద్దకు ఆహ్వానించినప్పుడు కొందరు చాలా పసితనంలోనే కొందరు యవ్వనంలో, మరి కొందరు వృద్ధాప్యంలో అల్లాహ్ సన్నిదికి చేరుకోగా మరి కొందరు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో **"అర్‌జలిల్ ఉమ్రి"** అని తెల్పినట్లు చాలా కాలం వరకు జీవించెదరు. వారు చేరుకున్న వయస్సులో వారిని మరల రక్షించుకొను, జాగ్రతపడు స్థితులు ఉండవు. వారి స్థితి కేవలం అజ్ఞాన స్థాయికి చేరును. ఆ స్థాయి తరువాత చివరికి వారు కూడ ఈ ప్రపపంచము నుండి వెళ్ళిపోవుదురు.

అల్లాహ్ తాలా కష్ట సమయాలలో, బాధలలో, విచారకర స్థితిలో, దు:ఖములో అల్లాహ్ ప్రీతికి అనుగుణంగా నడుచుకుంటు ఉండుటకు మనకు "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్" అనే దుఆ నేర్పించినాడు. అనగా మనము అల్లాహ్ తాలాకే చెందిన వారము, అతని వైపే మనము తిరిగి వెళ్ళెదము. ఒకరు ఈ ప్రపంచమును వీడి వెళ్ళినప్పుడు వారి సమీప బంధువులు చాలా సహనంను పాటించి ఈ దుఆను పఠించినచో, అల్లాహ్ తాలా క్రీ॥శే॥ వారికి ఉన్నత స్థానమును కల్పించడమే కాకుండా, వారి ఆప్యాయులకు మనశ్శాంతిని చేకూర్చును.

అల్లాహ్ తాలా ఒక సమయాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఆ సమయం ఆసన్నమైనది. కాలు జారినా, రాయి తగిలిన, మరేదైన చోటు చేసుకున్న, ఏ విధముగా పడినా, కళ్లు తిరిగినా ఏది ఏమైన అది అల్లాహ్ తాలా మహిమ.

బాల్యంలోనే తినడానికి కావలసిన చిరు తినుల్లు వారంనకు సరిపడ తీసుక వచ్చినచో వాటిని స్కూల్‌కు తీసుక వెళ్ళి స్నేహితులకు పంచి పెట్టి రెండు రోజులలోనే ముగించేవాడు. జామియాలో గల లండనేతర విద్యార్ధులు వారం చివరలో వారి గృహాలకు వెళ్ళిరాలేరు కావున రజా సలీం వారం చివరన వారి తల్లికి లేదా సోదరికి ఫోన్ చేసి ఇంత మంది నా స్నేహితులు మన ఇంటికి వస్తున్నారు, కావున వారికి కూడ భోజన ఏర్పాటు చేయమని తెల్పేవాడు. ఏదేని తిను భండారము అతని కిచ్చినచో అది తన మిత్రులందరికి సరిపడునంత ఉన్నచో దానిని హాస్టల్‌కు తీసుక వెళ్ళి తన మిత్రులకు పంచిపెట్టెవాడు, లేనిచో నేను చాటుగా తినే వాడిని కాదు అని దానిని ఇంట్లోనే వదలి వెళ్ళేవాడు. కొన్ని సార్లు తన మిత్రుల దుస్తువులను కూడ ఇంటికి తీసుక వచ్చి వాటిని ఉతికి ఆరవేసి ఇస్త్రి చేయమని చెప్పెవాడు

చిరంజీవుని మిత్రులు కేవలం అతని విశిష్టతలను పేర్కొను వారే గాకుండా ఆ విశిష్టతలను తమలో కల్పించుకొని ధార్మిక సేవకు ఉపయోగిస్తూ మిత్రుడి హక్కును చెల్లించగలరు. నాకు మరియు ఇక ముందు రాబోవు ఖలీఫాలకు కూడ సహాయం అందించు వారిని, కలం ద్వారా సహకరించు వారిని అధికంగా అందించును గాకా!

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 16 సెప్టెంబర్ 2016 ( 16 తభూక్ 1395 హి.షు) తేదీన లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ప్రపంచమునకు వచ్చిన ప్రతి వ్యక్తి ఏదో ఒకరోజున ఈ ప్రపంచమును వీడి వెళ్లిపోవును. ఈ ప్రపంచములో ఏదియు శాశ్వతము కాదు. అల్లాహ్ వారిని తన వద్దకు ఆహ్వానించినప్పుడు కొందరు చాలా పసితనంలోనే కొందరు యవ్వనంలో, మరి కొందరు వృద్ధాప్యంలో అల్లాహ్ సన్నిదికి చేరుకోగా మరి కొందరు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో **"అర్‌జలిల్ ఉమ్రి"** అని తెల్పినట్లు చాలా కాలం వరకు జీవించెదరు. వారు చేరుకున్న వయస్సులో వారిని మరల రక్షించుకొను, జాగ్రతపడు స్థితులు ఉండవు. వారి స్థితి కేవలం అజ్ఞాన స్థాయికి చేరును. ఆ స్థాయి తరువాత చివరికి వారు కూడ ఈ ప్రపపంచము నుండి వెళ్ళిపోవుదురు. ఎంత అధిక జీవితను పొందిన కూడ సమీప బంధువులలోని ప్రతి ఒక్కరికి వారి బంధువు వారిని వీడిపోవడం బాధను కల్గించును. కాని కొందరు వ్యక్తులు ఈ ప్రపంచమును వీడినప్పుడు, పరమ పదించినప్పుడు బాధపడు వారి పరిధి చాలా అధిక స్థాయిలో ఉండును. ఒకవేళ అత్యంత ప్రియమైన వ్యక్తి అనుకోకుండా యుక్త వయస్సులోనే ఈ ప్రపంచమును వీడినచో దు:ఖము, బాధ మిక్కిలి అధికమగును. అందుకే అల్లాహ్ తాలా కష్ట సమయాలలో, బాధలలో, విచారకర స్థితిలో, దు:ఖములో అల్లాహ్ ప్రీతికి అనుగుణంగా నడుచుకుంటు ఉండుటకు మనకు "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్" అనే దుఆ నేర్పించినాడు. అనగా మనము అల్లాహ్ తాలాకే చెందిన వారము, అతని వైపే మనము తిరిగి వెళ్ళెదము. ఒకరు ఈ ప్రపంచమును వీడి వెళ్ళినప్పుడు వారి సమీప బంధువులు చాలా సహనంను పాటించి ఈ దుఆను పఠించినచో, అల్లాహ్ తాలా క్రీ॥శే॥ వారికి ఉన్నత స్థానమును కల్పించడమే కాకుండా, వారి ఆప్యాయులకు మనశ్శాంతిని చేకూర్చును.

కొన్ని రోజుల క్రితం మన అత్యంత ప్రియమైన వ్యక్తి, జామియా అహ్మదియ్య విద్యార్ధి రజా సలీం ఒక దుర్ఘటనలో 23 సంవత్సరాల వయస్సులో పరమ పదించెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. దుర్ఘటణ గూర్చి తెలిసిన రెండు గంటలకే వారి మిత్రుడు ఒకరు తన శ్రీమతితో వారి తల్లిదండ్రులను పరామర్శించుటకు వారి ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడి స్థితిని ఆ మిత్రుడు ఇట్లు తెల్పెను: అతడు నా ప్రియమైన కుమారుడు, కాని అతనిని తన వద్దకు తీసుక వెళ్ళిన వాడు అత్యంత ప్రియమైన వాడని రజా సలీం తల్లి గారు అభిప్రాయ పడగా నా శ్రీమతి ఆశ్చర్యానికి అంతు లేకుండెను. ఇది విశ్వాసపూరిత సమాధానం. ఇది కేవలం నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించిన మనలోనే కనిపించును. ఏడవడం, గగ్గోలు పెట్టడం వంటివి ఏమిలేవు. బాధ తప్పక ఉండును. అందులో మానవుడు రోధించును. తీవ్ర బాధకు గురి అగును. ఒక యువ కుమారుడి మరణపు బాధ కన్న తల్లికి గాక మరెవరికి తెలుస్తుంది. ఆమెకు కాకుండ మరెవరికి అధిక దు:ఖము కల్గును. తండ్రికి కాకుండ మరెవరికి తన కుమారుని మరణం పట్ల అధిక ఆవేధన ఉంటుంది. దుర్ఘటణ విషయం తెలిసినప్పటి నుండి చతికిలపడిపోయాడని వారి తండ్రిని గూర్చి నాకు తెల్పిరి. రోదించెను, దుఆలు కూడ చేయసాగెను. కాని కొద్ది సేపటికి కుమారుని మరణ విషయం తెలుపగా ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని చదివి మౌనము పాటించిరి. ఇది నిజమైన విశ్వాసుని లక్షణం. నవ యువకుని మరణ ఉదాంతం ఇంత త్వరగా ఎవరు కూడ మరచిపోలేరు. కాని ఒక విశ్వాసి తన బాధను కేవలం అల్లాహ్ తాలా సన్నిదిలో మాత్రమే వెల్లడించును. రోదిస్తాడు, అంతేగాకా తన మనశ్శాంతికై మరియు క్రీ॥శే॥లకు ఉన్నత స్థాయి లభించుటకు దుఆలు కూడ చేయును.

నేను జర్మని పర్యటనలో ఉన్నాను. తిరుగు ప్రయాణం ఆ రోజే ప్రారంభించాను. ప్రయాణం ప్రారంభించక ముందే దుర్ఘటనకు చెందిన సమాచారం అందినది. మార్గమధ్యలోనే మరణ వార్త అందినది. ఆ చిరంజీవి రూపురేఖలు పదే పదే నా కళ్ల ముందు కదలసాగాయి. దుఆ కూడ చేసాను. చాలా మంచి విద్యార్థి. జామియా అహ్మదియ్య యు.కేకు చెందిన విద్యార్ధులు క్రమం తప్పకుండా నాతో భేటి అవుతుంటారు. కావున వారితో అనుబంధముతో పాటు పూర్తి స్థాయి పరిచయం కూడ ఏర్పడినది. నాతో భేటి అయిన వేళలో నా వద్ద సమయం ఉన్నచో వారి సందేహాలు తీర్చుకొనుటకు కొన్ని ప్రశ్నలు అడుగేవారు. నాతో ఆ

చిరంజీవుని చివరి భేటి జరిగిన వేళలో అతని మనస్సులో కొన్ని సందేహములు ఉండెను. వాటిని నివృత్తి చేయుటకు కొంత సమయం పట్టినది. ఆ చిరంజీవునికి నేను చాలా వివరముగా విడమర్చి సమాధాన మిచ్చాను. నేటి 15 నుండి 16 నిమిషాల భేటి తరువాత నా ప్రశ్నలన్నింటికి చాలా వివరముగా సమాధానం లభించినదని రజా సలీం సంతోషించినట్లు వారి తండ్రి తెల్పిన పిదప నాకు ఆ విషయం గుర్తుకొచ్చినది. వారి కన్నులలో ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల ఒక ప్రత్యేక అభిమానం, వెలుగు ఉండేవి. ఈ చిరంజీవుడు జామియాలో ప్రవేశం పొందిన వేళలో అధిక సమయం ఆటల పాటలకే అధిక ప్రాధాన్యత నిచ్చునని, సాధారణ అహ్మదీయులలో ఖిలాఫత్ పట్ల ఉన్న ఆధరాభిమానాలు ఇతనిలో గలవని భావించాను. వాస్తవానికి ఈ వయస్సు పిల్లల మనస్థత్వం ఈ విధముగానే ఉంటుంది. కాని ఈ యువకుడు నా అంచనాలనే పూర్తిగా తారుమారు చేసెను. ఆటలపై ఆసక్తి ఉన్నా కూడ విద్యలో చాలా ప్రావీణ్యతను కనబర్చినాడు. అంతేగాకా ఆధారాభిమానాలలో కూడ చాలా ఉన్నత స్థాయికి చేరుకున్నాడు. ఖిలాఫత్ మరియు ఇస్లాం ధర్మ రక్షణకై తానొక పదునైన ఖడ్గం కావలెనని ఆశించెను. వారి మిత్రులు తెల్పిన ప్రకారం తన ఆకాంక్షను నెరవేర్చుకున్నాడు కూడ. వారి తల్లిదండ్రులు, మిత్రులు, జామియా సహ విద్యార్థులు, సోదర సోదరిమణులు అనేకులు వారి విశిష్టతలను గూర్చి నాకు లేఖలు వ్రాసిరి. కాని అందరు వారిలో వినయము, సద్భావన, ధర్మము పట్ల పౌరుషము. ఖిలాఫత్ పట్ల ప్రేమ, అతిథి మర్యాధలు, ఇతరుల అభిమానంను గౌరవించుట వంటి ప్రత్యేక విశిష్టలను గూర్చి వ్రాసిరి. ప్రతి ఒక్కరు ప్రశంసించిన ఇలాంటి వ్యక్తులు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం ప్రకారం తప్పక స్వర్గమునకు అర్హులగుదురు. ఈ యువకుడు ధర్మ రక్షణ కొరకు ఒక ప్రత్యేక స్ఫూర్తిని కల్గియుండెను. ధర్మ సంరక్షణ కొరకు ఆరోగ్యవంతమైన శరీరం అవసరమని బహుశా ఆటలు, కాలినడకన ప్రయాణాలు వంటివి అధికముగా చేసేవాడు. ఈ యువకుని విలక్షణాలను గూర్చి వ్రాసిన ప్రతి ఒక్కరు అతని ఘనతను వెల్లడించిరి.

చిరంజీవి రజా సలీం మన ప్రైవేట్ కార్యాలయములో సేవలందిస్తున్న సలీమ్ జఫర్ గారి కుమారుడు. వీరు 10 సెప్టెంబర్ 2016న ఇటలీలో హైకింగ్ చేస్తుండగా ఒక దుర్ఘటన వలన మృతి చెందెను. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. చిరంజీవి రజా సలీం సెప్టెంబర్ 27, 1993లో గిల్ఫర్డ్ యు.కేలో జన్మించెను. వఖ్ఫే నౌ ఉద్యమములో వీరు కూడ ఒక భాగస్వామ్యులు. వీరి వంశంలో అహ్మదియ్యత్ ఖాదియాన్ సమీపంలో గల ఒక కుగ్రామ వాస్తవ్యులైన వీరి ముత్తాత గారు గౌ॥ అలాదీన్ ద్వార వ్యాపించినది. వీరు రెండవ ఖలీఫా గారి హస్తమున బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. 2012లో రజా సలీం జామియా అహ్మదియ్య యు.కేలో ప్రవేశం పొందెను. ఈ చిరంజీవి తన వంశంలోనే ప్రథమ ముభల్లిఘ్‌గా తయారగు చుండెను. మూడవ సంవత్సరపు కోర్సు ఉత్తీర్ణత పొందినందున నాలుగవ సంవత్సరపు కోర్సులో ప్రవేశం పొందవలసి యుండెను. క్రీ॥ శే॥ వసియ్యత్ చేసెను. వసియ్యత్ ఫారం వీరు నింపిరి, అందుకు కావలసిన చర్యలు కొనసాగుచుండెను. అందువలన వసియ్యత్ నిర్వాహకులకు వారి వసియ్యత్‌ను ఆమోదించినట్లుగా నేను లేఖ వ్రాసినాను. తల్లిదండ్రులతో పాటు చిరంజీవికి ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు గలరు.

జామియా అహ్మదియ్య యు.కే ఉపాధ్యాయులు గౌ॥ హాఫిజ్ ఏజాజ్ అహ్మద్ గారు హైకింగ్ ఇంచార్జ్‌గా ఉండిరి. వీరు కూడ విద్యార్థులతో హైకింగ్‌కు వెళ్ళిరి. వీరు దుర్ఘటనకు సంబంధించిన విషయాలను వెల్లడిస్తు ఇలా వ్రాసిరి: ఒక రోజు ముందు మేము ఒక పర్వతమును అధిరోహించాము. ఆ రోజు రాత్రి ఆ పర్వతము సుమారు 500 మీటర్ల క్రింద ఒక గూధారంలో బస చేసినాము. పైనుండి క్రిందికి వచ్చు మార్గము కష్టముగా ఉన్నా కూడ ఎంతో చాక చక్యముగా మేము క్రిందికి చేరుకుంటిమి. మాతో పాటు మరో 10 మంది పర్వత అధిరోహికులు కూడ గలరు. ఉదయం 8 గం॥లకు మేము తిరుగు ప్రయాణం ప్రారంభించాము. అప్పుడు వాతవరణం నిర్మలంగానే ఉన్నది. మేమందరం ఒక క్రమపద్ధతిలో ప్రయాణిస్తున్నాము. అనుకోకుండ రజా సలీం కాలు జారి లేక రాయికి తగిలి ముందుకు మ్రొగ్గడం జరిగినది. అందువలన రజా సలీం తనను తాను అదుపు చేసుకోలేక పోయెను. పైగా అది జారుడు ప్రాదేశమైనందున చాలా వేగముగా ముందుకు జారుకుంటూ వెళ్ళి తల భాగముగా క్రింద పడిపోయెను. అతడు తలకు హెల్మెట్ పెట్టుకున్నను వేగంగా తలపై పడడం వలన తలకు గాయాలైనాయి. నిలువుగా తలక్రిందులు పడినందున క్రింద పడుటకు ముందే లేక పడుతున్న సమయంలోనే స్పృహ తప్పి పోయినట్లు లేదా తలకు గాయము తగల ముందుకే శ్వాస ఆగిపోయినట్లు వైద్యులు నివేధిక నిచ్చిరి. ఇంతలోనే నేను అతనిని పట్టుకొనుటకు ప్రయత్నించాను కాని ప్రయోజనం లేకపోయినది. అంతేగాకా మరో విద్యార్థి చిరంజీవి హుమాయుం రజా సలీం కంటే ముందు నడుస్తున్నందున అతనికి కేక వేయడం జరిగినది. దానితో హుమాయుం కూడ రజా సలీంను పట్టుకొనుటకు ప్రయత్నించాడు, అతని చేయి కూడ తగిలినది కాని పట్టుకోలేక పోయాడు. చివరికి రజా సలీం లోయలో పడిపోయెను. దుర్ఘటనను చూసి మరి కొందరు విద్యార్థులు రజా సలీంను కాపాడుటకు లోయలోకి దిగుటకు ప్రయత్నించారు. కాని ఆ దుర్ఘటనను చూసిన తరువాత అందరు భయంతో వణుక సాగిరి, అందువలన మరో పెద్ద అపాయం ఎదుర కావచ్చుననే ఉద్దేశంతో నేనే వారిని అడ్డుకున్నాను. రజా సలీంను కాపాడాలనే ఉద్దేశంతో ఇతర విద్యార్థులు కూడ చాలా క్రింది వరకు లోయలో దిగినారు. కాని వారిలో పుట్టిన వణుకు వలన ఆ మార్గం గుండా నడిచే అక్కడి ప్రాంతీయుల సహాయంతో లోయలోకి దిగుచున్న మిగితా విద్యార్థులను నేను పైకి తీసుక వచ్చాను. దుర్ఘటన జరిగిన వెంటనే అత్యవసర సేవలకు ఫోన్ ద్వారా సమాచారం అందించాము. 20 నిమిషాలలో అక్కడికి హెలికాప్టర్ చేరుకున్నది. సహాయక బృందానికి రజా సలీం ఉన్న చోటును చూపించగా హెలికాప్టర్ సహాయంతో వారు తమ వారిని లోయలోకి దించి రజా సలీంను బయటకు తీసుక వచ్చారు. విద్యార్థులందరు హెలిఫాడ్ వద్దకు చేరనంత వరకు వారు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. విద్యార్థులు చేరుకున్న పిదప వారు రజా సలీం మరణ వార్తను వారు వినిపించిరి. ఆ తరువాత సుమారు ఒక గంటలో విద్యార్థు లందరిని సమీపంలో గల పట్టణములో హెలికాప్టర్ ద్వారా చేరవేసిరి. దుర్ఘటన జరిగిన వేళ వాతవరణం నిర్మానుషంగానే ఉన్నది. అంతేగాకా మేము నడిచే మార్గము పేరు "టూపిక్ సాధారణ మార్గము". రజా సలీం తండ్రి గారు కూడ ఆ మార్గమును పరిశీలించిరి. అక్కడి ప్రాంతీయులను అడిగి తెలుసుకొనెను. వారు కూడ అది కష్టతరమైన మార్గము కాదని, సాధారణమైన మార్గమేనని, అంతేగాకా ప్రతి రోజు వారి పిల్లలు ఈ మార్గము గుండానే ప్రయాణించెదరని తెల్పిరి. వీరే కాకుండా ఒక వృద్ధుడు కూడ నేను ప్రతి రోజు ఈ ట్రాక్‌పైనే మార్నింగ్ వాక్ చేస్తానని, పిల్లలు పెద్దలు అందరు ఈ ట్రాక్ ద్వారానే నడుస్తారని, ఇది అంత కష్టతరమైన ట్రాక్ కాదని తెల్పినట్లు రజా సలీం తండ్రి గారు కూడ నాతో తెల్పిరి. మొత్తమునకు ఇదంతయు అల్లాహ్ మహిమ అని అర్థం మవుచున్నది.

మొత్తానికి నేను ఇంత వివరముగా తెలుపుటకు కారణం కొందరు వ్యక్తులు ఫోన్‌ల ద్వారా, సందేశాల ద్వారా, వాట్సాప్ ద్వారా, లేక ఇతర మాధ్యామాల ద్వారా తప్పుడు చర్చలు కొనసాగిస్తున్నారు. ఉదా॥ బహుశా ఒంటరిగా వెళ్ళినాడని, వాతవరణం సరిగా లేదని, లేక పూర్తి జాగ్రతలు తీసుకోలేదని, హైకింగ్‌లో ధరించవలసిన దుస్తువులు ధరించలేదని. ఇలా చర్చలు కొనసాగించేవారు కూడ కొంచం వివేకంను ప్రదర్శించాలి. ఇలాంటి పరిస్థితులలో వ్యర్ధ ప్రసంగాలు ఆపి భావోద్వేగాలను దృష్టి యందుంచుకోవాలి. ఇందులో సిబ్బంది తప్పిదము లేదు, నిర్వాహకుల తప్పిదము అంతకన్న లేదు. అల్లాహ్ తాలా ఒక సమయాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఆ సమయం ఆసన్నమైనది. కాలు జారినా, రాయి తగిలిన, మరేదైన చోటు చేసుకున్న, ఏ విధముగా పడినా, కళ్ళు తిరిగినా ఏది ఏమైన అది అల్లాహ్ తాలా మహిమ. అల్లాహ్ తాలా అతని జీవితంను అంతే నిర్ణయించాడు. వెంట ఉన్న ఇతర విద్యార్థులు కూడ బాధలోనే ఉన్నారు. అల్లాహ్ తాలా వారికి కూడ త్వరగా దైర్యాన్ని ప్రసాదించును గాకా!. వారు కూడ త్వరగా సాధారణ జీవితంలోకి వచ్చును గాకా!. నేను ముందుగా తెల్పినట్లు జ్ఞాపకాలను ఇంత త్వరగా మరచిపోలేము. మిత్రులలో అతనిని గూర్చి చర్చ జరుగుతూనే ఉంటుంది. కాని దీని ద్వారా జామియా విద్యార్థులలో ఎలాంటి అనిచ్చితి నెలకొనకూడదు, అధైర్యము చెందకూడదు.

సలీమ్ జఫర్ గారు ఇట్లు వ్రాసిరి: నా ప్రియమైన కుమారుడు, చాలా విశిష్టతలను కల్గినవాడు. ఎల్లప్పుడు సత్యము పలుకేవాడు. ఏదేని పొరపాటు జరిగినచో దాచేవాడు కాదు. కోపగించినను బాధ పడేవాడు

కాదు. తన తప్పిదమును స్వీకరించేవాడు. సత్యమును అవలంభించుట అతని అలవాటులో ఒకటి. పిల్లలను అమితంగా ప్రేమించేవాడు. తన సోదరి పిల్లలను అతి గారాభంగా చూసుకునే వాడు. ఆమె తన పిల్లలను కోపగించుకున్నచో ఇతడు ఏడ్చేవాడు. పిల్లలను కొట్టుచూ సరిదిద్ద కూడదని నచ్చజెప్పేవాడు. నా భేటి విషయంను గూర్చి ముందే తెల్పినాను. అయిన కూడ సలీం జఫర్ గారు ఆ విషయమును వ్రాసినందున మరల తెల్పుచున్నాను. ఏ రోజు భేటి అయిన కూడ చాలా సంతోషించే వాడు. ఫోన్ ద్వార మాకు ఆ విషయమును తెలుపేవాడు. మమ్ము కూడ తన ఆనంధములో భాగస్వాములను చేసేవాడు. చేతులు కలిపినప్పుడు గోర్లు తగుల కూడదని భేటి కన్న ముందు లోపలికి వెళ్ళి నేల్ కటర్‌ను అడిగి తీసుకొని తప్పకుండా వేలి గోర్లు తీసుకునే వాడు. ఎందరు ఇంత సూక్ష్మంగా ఆలోచిస్తారు. ఇతరులకు వస్తువులు ఇచ్చి ఆనంద పడేవాడు. బాల్యంలోనే తినడానికి కావలసిన చిరు తినుల్లు వారంనకు సరిపడ తీసుక వచ్చినచో వాటిని స్కూల్‌కు తీసుక వెళ్ళి స్నేహితులకు పంచి పెట్టి రెండు రోజులలోనే ముగించేవాడు. జామియాలో గల లండనేతర విద్యార్థులు వారం చివరలో వారి గృహాలకు వెళ్ళిరాలేరు కావున రజా సలీం వారం చివరన వారి తల్లికి లేదా సోదరికి ఫోన్ చేసి ఇంత మంది నా స్నేహితులు మన ఇంటికి వస్తున్నారు, కావున వారికి కూడ భోజన ఏర్పాటు చేయమని తెల్పేవాడు. ఏదేని తిను భండారము అతని కిచ్చినచో అది తన మిత్రులందరికి సరిపడునంత ఉన్నచో దానిని హాస్టల్‌కు తీసుక వెళ్ళి తన మిత్రులకు పంచిపెట్టెవాడు, లేనిచో నేను చాటుగా తినే వాడిని కాదు అని దానిని ఇంట్లోనే వదలి వెళ్ళెవాడు. కొన్ని సార్లు తన మిత్రుల దుస్తువులను కూడ ఇంటికి తీసుక వచ్చి వాటిని ఉతికి ఆరవేసి ఇస్త్రి చేయమని చెప్పెవాడు. సోదర సోదరిమణులను కూడ చాలా ప్రేమించేవాడు. పూర్తి బాధ్యతతో నడుచుకునేవాడు. తన కోరికలను ప్రక్కన పెట్టి ఇతరుల కోరికలు తీర్చేవాడు. అతడిని పిసినిగొట్టు అనకున్నను, దుబార చేయువాడు కాదని అనవచ్చును. ఇతరుల కొరకు విరివిగా ఖర్చు చేసేవాడు. వసియ్యత్ కూడ చేసెను. నేను ముందుగా తెల్పినట్లు అతని వసియ్యత్ అల్లాహ్ కృపానుసారం ఆమోదించబడినది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల పట్ల చాలా అమితమైన గౌరవ మర్యాదలు ఉండేవి. వారి పట్ల ఎలాంటి చెడు పదమును కూడ వినేవాడు కాదు. ఒకవేళ ఏవరైన ఏదైన అన్నచో విని నిశబ్దముగా ఉండేవాడు అంత కన్నకాదు. ఒకవేళ అలాంటి అసభ్యకర పదాలు ఎవరైన మాట్లాడినచో వారు ఎవరైనను వెంటనే కోపాన్ని ప్రదర్శించే వాడు. సాధారణంగా చాలా సహన శీలుడు, ఎవరి నుండి కూడ ఏమి ఆశించేవాడు కాదు. అందువలన మేమే అతని అవసరాల గూర్చి పట్టించుకునే వారము. విద్యార్థి దశలోనే లండనేతరులకు ఆంగ్ల మాధ్యామములో సహాయం అందిచేవాడు. ప్రత్యేకించి యూరప్ నుంచి వచ్చేవారికి సహాయం అందించేవాడు. కొందరు విద్యార్థులు, అతని కన్న సీనియర్లు కూడ ఆంగ్ల పరిక్ష సమయంలో మాకు సహాయం చేసేవాడని నాకు లేఖలు వ్రాసిరి. కోపం చూడడానికి కూడ అతనిలో కనిపించేది కాదు. ఎల్లప్పుడు అతను చిరునవ్వు చిందిస్తూ, నవ్వుతూ ఉండడాన్నే మేము చూసేవారము. అధికులు కూడ ఈ విషయమును వ్రాసినారు: చెడు రహిత హాస్యమునే పండిచేవాడు. దానితో అతడు కూడ ఆనంద పడే వాడు. క్రమం తప్పకుండా నమాజ్ సల్పేవాడు. వఖ్ఫేనౌ లో భాగస్వామి. వారి తండ్రి మరల ఇట్లు వ్రాసిరి: తన జీవితంను జమాఅత్‌కు అంకితం చేయు భాగ్యమును కూడ అల్లాహ్ తాలా ప్రసాదించెను. ఎల్లప్పుడు సత్యాన్ని పలుకుచూ సత్యవంతుల చిట్టాలో చేరెను. తన శక్తి సామర్ధ్యములకు అనుగుణంగా అందులో భాగము పొందెను. ఇతడు ముభల్లిఘ్‌గా జమాఅత్‌కు సేవ చేయు భాగ్యమును పొందాలన్నదే నా చిరకాల స్వప్నం. ఈ కోరికను సలీం జఫర్ గారు నాతో విన్నవించు కున్నప్పుడు ఇతడు జామియా విద్యను పూర్తి చేయక ముందే మురబ్బి అయినాడని నేను వారికి సమాధానం ఇచ్చితిని. అతనిలో ప్రచారం, శిక్షణ పట్ల గల ఉత్సాహంను గూర్చిన కొన్ని విషయాలను నేను మీ ముందు వినిపించెదను. ఈ పర్వతారోహణ కార్యక్రమము కూడ జమాఅత్ సేవ చేయుటకు ఆరోగ్యంగా ఉండవలెననే ఉద్దేశముతోనే చేపట్టెను. కావున తన ఉద్దేశమును అనుసరించి ఈ ప్రయాణమును కూడ ఒక ధార్మిక ప్రయాణంగానే మనము చెప్పుకోవచ్చును. అల్లాహ్ తాలా అతనికి ఉన్నత స్థాయిని కల్పించును గాకా!. తన సామీప్యమును పొందువారిలో కూడ స్థానము కల్పించును గాకా!. మరల వారి తండ్రి గారు ఇట్లు వ్రాసిరి: వఖ్ఫే అర్జి కొరకు మాన్‌చెస్టర్ వెళ్ళినప్పుడు తిరుగు ప్రయాణం రోజున ఒక వ్యక్తి ఒక లిఫాఫను రజా సలీం జేబులో పెట్టెను. అతడు దానిని తెరిచి చూడగా అందులో కొంత నగదు కనిపించెను. అందుకు రజా సలీం అంకుల్ ఇలాంటి బహుమానాలు తీసుకోవడం మాకు తగదని కృతజ్ఞతలు తెల్పుచూ ఆ లిఫాఫను తిరిగి ఇచ్చివేసెను. ఆ వ్యక్తి కొన్ని రోజుల తరువాత నాకు ఒక లేఖ ఈ విధముగా వ్రాసెను, ఒక నవ యువకుడు, మురబ్బి కావలసిన వాడు, కొన్ని రోజుల క్రితం మా ప్రాంతానికి వచ్చి మమ్ము ఆశ్చర్యములో ముంచివేసెను. ఒకవేళ ఇలాంటి స్వభావం గల నవ యువకులు మురబ్బిలుగా బాధ్యతలు చేపట్టినచో ఖచ్చితముగా జమాఅత్‌లో ఆధ్యాత్మిక మార్పు వచ్చును. ఎందుకనగా (నాకు వాస్తవం రాస్తూ) ఈ విధముగా నేను అతనికి ఇచ్చాను, కాని అతడు తీసుకొనుటకు నిరాకరించెను. చాలా అప్యాయతతో తన కర్తవ్యంను నెరవేర్చి వెళ్ళిపోయెను.

అతని తల్లి ఈ విధముగా వ్రాసిరి: నా కుమారుడు తన తల్లిదండ్రులతో పాటు జమాఅత్ పదవిదారుల పట్ల విధేయతలను కల్గి యుండేడివాడు. నా పట్ల అతనికి చాలా ప్రేమ ఉండేది. సహజంగా ప్రతి పిల్లవాడు తన తల్లిదండ్రుల పట్ల ప్రేమను కల్గి యుంటాడు. కాని అతని ప్రేమాభిమానాలు చాలా అన్యోన్యతను కల్గినవి. మమ్ము పట్టించుకొనే వాడు, మా మాటను వినేవాడు, చిన్న చిన్న విషయాలలో మాట్లాడునప్పుడు కూడ చాలా జాగ్రత పాటించేవాడు, పెద్దల పట్ల చాలా గౌరవమును ప్రదర్శించే వాడు, ఇంటికి వచ్చిన ప్రతి సారి ఇంటి పనులలో నాకు సహాయం అందించేవాడు. కొద్ది కొద్ది సమయం తరువాత అమ్మా నీవు అలసిపోయావా?, నేను సహాయం చేయనా? అని పదే పదే అడిగేవాడు. నేను ఆందోళన చెందడం ఇష్టపడే వాడు కాదు. నీ కళ్లలో ఎప్పుడు కూడ కన్నీరు కనిపించ కూడదని నన్ను అనేవాడు. జామియా నుండి ఇంటికి రావడంతోనే ఈ వారం అంత ఎలా గడిచినదని అందరిని ప్రశ్నించేవాడు. ఎంతో ఆవేదనతో అందరిని అడిగి తెలుసుకునే వాడు. బాల్యంలో ఉన్నప్పుడు నాలుగవ ఖలీఫా ఇస్లామాబాద్‌కు వచ్చినట్లు తెలువగానే పాఠశాల నుండి ఇంటికి రాగానే హుజూర్‌ను కలుసుకోవడానికి వెళ్లుచున్నానని, హుజూర్ గారితో కలసి కాలి నడుకకు వెళ్ళి వచ్చెదనని పరుగెత్తేవాడు. డాక్టర్ నుస్రత్ జహాం గారు రబ్వాలో ఉండేవారు. ప్రస్తుతం ఇక్కడే ఉంటున్నారు. వారి కుటుంబముతో కూడ వీరికి సన్నిహిత సంబంధాలు ఉండేవి. గత కొద్ది రోజులుగా డాక్టర్ గారు ఆనారోగ్యమునకు గురి అయినారు. అల్లాహ్ తాలా వారికి కూడ త్వరగా స్వస్థతను చేకూర్చుగాక!. రజా సలీం వారి స్వస్థత కొరకు నేను కూడ దుఆ చేస్తాను, అల్లాహ్ తాలా వారికి త్వరగా ఆరోగ్యమును ప్రసాదించునని అనేవాడు. అల్లాహ్ తాలా అతని దుఆలను కూడ డాక్టర్ గారి పక్షమున స్వీకరించు గాకా!. మరల ఇట్లు వ్రాసిరి: జుమా రోజు రాత్రి స్వప్నంలో మా ఇంటికి పెద్ద పెద్ద వారు వస్తున్నట్లు చూసాను. చాలా పెద్ద పెద్ద చిత్రములను వేయసాగిరి. నేను భయంతో మేల్కొని నా భర్తకు స్వప్నం మరియు నేను భయపడిన విషయం గూర్చి వివరించితిని. భయం నొందు స్వప్నం కావున ఉదయం దానధర్మాలు చేయమని తెల్పితిని. అందుకు ఉదయం కార్యాలయము వెళ్లినప్పుడు సద్కా చెల్లించెదనని సమాధానం ఇచ్చెను. కాని అంతకు ముందే ఈ దు:ఖ పూరితమైన విషయం తెలిసినది. మరల ఇట్లు వ్రాసిరి: నేను ఎప్పుడు దుస్తువులు తీసుకవచ్చిన ఎంతో సంతోషంతో ధరించేవాడు. ఆ దుస్తువులను పొగిడేవాడు. ఆతిథ్య మర్యాధలలో చాలా ముందుండే వాడు. ఎవరైన అతనికి ఒక్కసారి భోజనం తినిపించినచో వారిని మర్చిపోయే వాడు కాదు. వారు ఎప్పుడైన ఇస్లామాబాద్‌కు వచ్చినచో లేక మరెక్కడైన కనిపించినచో ఫలాన, ఫలాన వారు వచ్చారు, వారి కోసం భోజన ఏర్పాట్లు చేసి వారిని ఇంటికి ఆహ్వానించమని అడిగేవాడు.

మరల ఇట్లు వ్రాసిరి: హైకింగ్ కు వెళ్లుటకు ముందు నుండే నాకు ఫోన్ ద్వారా ఉర్దు వ్రాయడం నేర్పుచుండెను. నా గూర్చి తెలుసుకొనుటకు మీరు ఎప్పుడు సోదరికి ఫోన్ చేస్తుంటారు ఇకపై మీరే స్వయంగా నాకు లేఖలు వ్రాసినచో నేను స్వయంగా మీకు సమాధానం ఇస్తానని అనేవాడు. నేను ఏ విషయమును సూచించిన దానిని తూచ తప్పక పాటించుటకు ప్రయత్నించేవాడు. ఈ విషయమును కూడ తన మిత్రులకు చెప్పేవాడు. ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకొనెను. జమాఅత్ వ్యవస్థ ఆదేశించిన ప్రతి చిన్న ఆదేశాన్ని కూడ ఆచరించి చూపేవాడు. ఒక సందర్భమున అమ్మా నేను ఒక మంచి ముభల్లిఘ్‌ను కావలనే కోరిక ఉన్నది. అంతేగాకా

జమాఅత్ సందేశం ఇతరుల వరకు చేరవేసి అనేకులను అహ్మదియ్యత్‌లో చేర్పించాలని ఉన్నది. తద్వారా నీకు కూడ గౌరవం చేకూరునని నాతో తన అభిప్రాయమును వెల్లడించేవాడు.

వారి సోదరి రఫియా గారు ఇట్లు వ్రాసిరి: చాలా ఆధారాభిమానాలు గల సోదరుడు. చిన్నవాడే అయినను అతని ఆలోచనలు చాలా అర్థవంతముగా ఉండేవి. చిన్నవాడిగా ఉంటూనే అందరి శ్రేయస్సు గూర్చి ఆలోచించేవాడు. అన్ని వయస్కుల వారితో వారి గౌరవమునకు అనుగుణంగా సంభాషించే వాడు. నేటి వరకు అతడు ఎవరి హృదయంను కూడ గాయ పర్చలేదు. ప్రతి విషయంను చాలా శ్రద్ధగా వినేవాడు, ఎంతో మర్యాదగా సమాధానం ఇచ్చేవాడు.

ఇస్లామాబాద్‌లో గతంలో మహిళల ప్రాంగణము నిర్మిస్తున్నప్పుడు, ఇతర చిన్న చిన్న పనులు జరుగుచున్నప్పుడు పని చేయుటకు అక్కడికి వచ్చే కూలీలకు వారు తెలిసిన వారైనను, తెలువని వారైనను వారికి తిను త్రాగు బండారములు అందిస్తు వారికి సేవ చేసేవాడు. ఆ కూలీలు కూడ మా అవసరాల గూర్చి ఈ ఒక్క బాలునికే అధిక ఆసక్తి ఉన్నదని అనేవారు.

వారి సోదరుడు అసద్ సలీం ఇట్లు వ్రాసిరి: రజా సలీం చాలా నిరాడంభర మనస్థత్వం గలవాడు. ముక్కు సూటిగా మాట్లేడే వాడు. కొన్ని రోజుల క్రితం అతని కొరకు మేము ఒక వాహనంను కొనుగోలు చేసినప్పుడు, ఆ వాహనం పరిశీలిస్తూ ఇద్దరు సోదరులు తమ చిన్న సోదరుని పట్ల ఎంతటి బాధ్యతను నెరవేర్చుచున్నారో చూడుమని మమ్ము కొనియాడుతు, ఆ వాహనం గూర్చి అడిగిన మొదటి ప్రశ్న ఏమిటనగా దీనిని ఎంతకు కొనుగోలు చేసారని అడిగెను. ఆ తరువాత నేను ఒక ముభల్లిఘ్‌ను కావున నేను నిరాడంభరమైన జీవితమును గడుపవలెను కాని ఇలా విలాసవంతమైన జీవితమును గడుప కూడదని సమాధానం ఇచ్చెను.

వారి సోదరి అమతుల్ హఫీజ్ గారు ఇట్లు వ్రాసిరి: అతనిలో గల ఒక విశిష్టత ఏమిటనగా అతను ఎవరి చెడును గూర్చి వినేవాడు కాదు. ప్రజలలో ఉన్న వ్యతిరేక భావాలను కూడ అనుకూల భావాలుగా వ్యక్తపర్చే నైపుణ్యం కూడ అతనిలో కలదు. మనము ఎల్లప్పుడు ఇతరులలోని మంచినే అన్వేషించాలి, ఒకవేళ ఇతరులలో చెడు కనిపించినచో వారి గురించి దుఆ చేయాలి అని అనేవాడు. అతని నిరాడంబర జీవితమునకు మరొక ఉదాహరణ ఏమిటనగా పండుగ సమయంలో కూడ అమ్మ కొత్త దుస్తువులు కొనిచ్చినప్పుడు ఇంత విలువైన దుస్తువులు అవసరమా? అని ఆలోచించేవాడు. అంతేగాకా ఎక్కడ ఆ దుస్తువుల వలన గర్వం కల్గునో అని ఆ కొత్త దుస్తువులపై పాత జాకెట్ లేదా వాస్‌కోట్ వేసుకునే వాడు.

జామియా అహ్మదియ్య ఉపాధ్యాయులైన ఖుద్దుస్ గారు వీరు కూడ హైకింగ్‌లో ఆ బృంధం వెంట ఉండిరి. వారు ఇట్లు వ్రాసిరి: బాల్యం నుండే నాకు రజా సలీంను గూర్చి తెలుసును. అతను జామియాలో ప్రవేశం పొందినప్పుడు నేను షాహిద్ తరగతిలో ఉన్నాను. ఈ విధముగా కూడ మేము ఒక సంవత్సరము జామియాలో గడిపాము. కాని యువకుల శిక్షణ తరగతులలో, సమావేశాలలో, బహిరంగ వేడుకలలో మేము ఇరువురం కలసి పని చేసే వారము. యువకుల అధ్యక్షుల వారు కూడ యవకుల సమావేశాలలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ యువకుడు చాలా సహకరించే వాడని నాకు తెల్పినారు. ఖుద్దూస్ గారు మరల ఇట్లు వ్రాసిరి: సమావేశాల సమయంలో అతని డ్యూటి హైజనిక్‌లో ఉండేది. ఇక్కడ హైజనిక్ అనే పదం చాలా అన్వేషించిన తరువాత వాడుక భాషలోకి తెచ్చారు. వాస్తవానికి ఈ పని పరిసరాల పరిశుభ్రత కొరకు ఉపయోగించ బడుతుంది. అయిన కూడ నా డ్యూటి ఇక్కడే ఎందుకు వేస్తున్నారని ఏనాడు ప్రశ్నించ లేదు. పైగా ఎంతో వినమ్రతతో, శ్రద్ధతో క్రమముగా తన డ్యూటిని నిర్వహించేవాడు. మరల ఇట్లనిరి: జామియాలో బోధించే అవకాశం కూడా నాకు లభించినది. ఈ యువకుడు ఎంతో చురుకైన వాడు. తరగతి గదులలో చాలా క్రమ శిక్షణను పాటించే వాడు. ఎల్లప్పుడు నవ్వుచూ సమాధానం ఇచ్చేవాడు. ఏనాడు కోపగించుకున్నట్లు నేను అతనిని చూడలేదు. పైగా అందరికి సహకరించే వాడు. క్రికెట్ అంటే చాలా మక్కువ. స్కోర్ తెలుసుకోవడం కోసం ఉపాధ్యాయులను అడిగి వెళ్ళేవాడు. మరల ఇట్లనిరి, హైకింగ్ సమయంలో ఒక రాత్రి మేము ఒక చిన్న గూధారంలో బస చేసితిమి, అందులో స్నానపు గదికి బెడియ లేకుండెను. అందరు అతనిని గుమ్మం వద్ద నిలబడుమని అడుగగా సంతోషంగా నిలబడెను. అంతేగాకా రాత్రి వేళ ఎవరికైన కాలకృత్యములు తీర్చుకోదలచినచో అప్పుడు కూడ నన్ను మేల్కొపుమని తెలుపెను. హైకింగ్ తరువాత తాను తన తరగతి మిత్రుడైన జాఫర్‌తో కలసి క్రోసియాకు వెళ్లవలెనని నిశ్చయించుకొనెను. హైకింగ్ సమయంలో జాఫర్ కంటికి గాయం తగిలినందున రజా సలీం చాలా బాధ పడ్డాడు. హైకింగ్ పూర్తి అయిన తరువాత సమీపంలో గల హాస్పెటల్ లో వైద్యం చేయించెదమని జాఫర్‌కు ధైర్యం చెప్పేవాడు. మరల వారు ఇట్లు వ్రాసిరి. రజా సలీం చాలా స్వచ్ఛమైన అంకిత భావం గలవాడు. శ్రమ జీవి. దినచర్యగా పనులు చేసేవాడు, అందరిని అప్యాయతతో పలకరించే వాడు. ఇవి అతనిలో గల విశిష్టతలు.

అదే విధముగా జామియా అహ్మదియ్యకు చెందిన మరో ఉపాధ్యాయుడు జహీర్ ఖాన్ గారు కూడ ఇట్లు వ్రాసిరి: గత రెండు సంవత్సరాలుగా చిరంజీవి రజా సలీంకు తరగతులు బోధిస్తున్నాను. ఈ కాలంలో నేను రజా సలీంను తనకు అప్పగించిన పనిని చాలా అద్భుతముగా, శ్రమించి, ఎంతో బాధ్యతతో నెరవేర్చు లక్షణాలు గల విద్యార్థిగా చూసాను. కొన్ని సందర్భాలలో విద్యార్థులకు అప్పగించిన పనిని ఇతర విద్యార్థులు పూర్తి చేయకుండా వదలి వెళ్లినా కూడ రజా సలీం ఒంటరిగా ఆ పనిని పూర్తి చేయుటను కూడ నేను వీక్షించాను. పని పూర్తి అయ్యేంత వరకు తన దృష్టినంతయు కేవలం పని మీదనే కేంద్రీకరించే వాడు. అంతేగాకా రజా సలీం అనవసరపు ప్రశ్నలను ఏనాడు కూడ ప్రశ్నించ లేదు. ఈ ప్రత్యేక గుణం ను కేవలం ఈ విద్యార్థిలోనే నేను చూసాను. అతడు ఏదైన ప్రశ్న అడిగినచో అది పశ్చిమ దేశాలలో ఇస్లాం అహ్మదియ్యత్ పై చేయు అభ్యంతరాలకు సంబంధించినదై యుండును. మరి కొన్ని సందర్భాలలో తన ముస్లిమేతర మిత్రులు లేదా అహ్మదియేతర మిత్రులు ఈ విధముగా ప్రశ్నిస్తున్నారని తెలుపేవాడు. మొత్తానికి అల్లాహ్ తాలా అతని హృదయంలో ఇస్లాం, అహ్మదియ్యత్‌పై సందించే అపవాదులను దూరం చేయుటకే ఒక ప్రత్యేక కిరణంను వెలిగించినట్లు తెలుస్తుంది. మరల ఇట్లు వ్రాసిరి: ఒకటి రెండు సార్లు చిరంజీవి రజా సలీం నాతో పాటు నా వాహనంపై ప్రయాణించెను. ప్రయాణ సమయంలో రెండు సార్లు అతని యు.ఎస్.బి నా వాహనంలో పడిపోయినది. ఆ యు.ఎస్.బి సాధారణమైనది కాదు, అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకముల ఆడియో రికార్డుకు సంబంధించిన యు.ఎస్.బి..

ఆదే విధముగా జామియాకు చెందిన మరో ఉపాధ్యాయుడు మష్‌హూద్ గారు ఇట్లు వ్రాసిరి: రజా సలీం ట్యుటోరియల్ గ్రూప్‌లో కూడ పాల్గొనేవాడు. పాఠ్యపుస్తకాలతో పాటు సాహిత్య, క్రీడా రంగాలలో కూడ చాలా ఆసక్తి కనబర్చే వాడు. ఇతర విద్యార్థుల కన్నా రజా సలీంకు ప్రాపంచిక విజ్ఞానం అధికంగా ఉండేది. గత సంవత్సరము రజా సలీం

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

పద్య పోటీలో పాల్గొనుటకై 500 వందల పద్య పంక్తులను గుర్తు చేసెను. అతనిలో ఉన్న మరో ప్రత్యేకత ఏమిటనగా పద్య భాగాలను కేవలం గుర్తు చేయడమే గాకుండా వాటి భావమును, తాత్పర్యంను కూడ అవగాహన చేసుకునేవాడు. అందుకై తనకన్న ఉన్నత తరగతుల విద్యార్థుల, ఉపాధ్యాయుల సహాయంను కూడ తీసుకునేవాడు. రజా సలీంకు ప్రచారం చేయడమంటే చాలా ఆసక్తి ఉండేది. గత సంవత్సరము రజా సలీంను (వఖ్ఫే ఆర్జికై) తాత్కలికంగా బోధించుటకై వోవలోర్ హేంపిటన్ జమాఅత్‌కు పంపడమైనది. అచట లీఫ్ లెట్స్‌ను పంచడమే కాకుండా అనేక సార్లు స్థానిక ప్రజల సహకారంతో పుస్తక ప్రదర్శనలను కూడ నిర్వహించెను. ఆ సందర్భములోనే క్రైస్తవ ధర్మమును పటిష్టముగా విశ్వసించే ఒక క్రైస్తవుడితో పరిచయం ఏర్పడినది. ఆ క్రైస్తవుడికి చిరంజీవి రజా సలీం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్వేషణల ఆధారంగా హజ్రత్ ఏసు క్రీస్తు అలైహిస్సలాం సిలువ నుండి రక్షించబడి కాశ్మీర్‌కు వలస వెళ్లిన విషయం వివరించగా ఆ క్రైస్తవుడు చాలా ఆశ్చర్యమును వ్యక్త పర్చెను. ఆ తరువాత అతడు మస్జిద్‌ను కూడా సందర్శించెను. అతనిని ఆహ్వానించెను. క్రమం తప్పకుండా అతనితో ప్రచార కార్యక్రమము నిర్వహించ సాగెను. అదే విధముగా ఇస్లామాబాద్ మరియు జామియా అహ్మదియ్య సభ్యులతో కలసి లీఫ్ లెట్స్ పంచడం, ప్రచార కార్యక్రమాలను కొనసాగించడంలో కూడా ముందుండే వాడు. గత సంవత్సరము అతని తరగతి విద్యార్థులు లేక జామియా విద్యార్థులు వేసవి కాలం సెలవులకు స్పేయిన్‌కు వెళ్లిరి. అచట కనీసం 50,000 లీఫ్ లెట్స్, కర పత్రాలను పంచిపెట్టాలని నేను వారికి టార్గెట్ ఇచ్చాను. అల్లాహ్ తాలా అనుగ్రహంతో వారు అచట 50,500 ల లీఫ్ లెట్స్ పంపిణి చేసి వచ్చిరి.

అదే విధముగా జామియా అహ్మదియ్యకు చెందిన మరో ఉపాధ్యాయుడు మన్సూర్ జియా గారు ఇట్లు వ్రాసిరి: చాలా మృదు స్వభావం గల విద్యార్థి. అతని ముఖంలో నేను ఏనాడు కోపంను గాని ఆవేశంను గాని చూడలేదు. ఖిలాఫత్ మరియు జమాఅత్ సిద్ధాంతాలపై ఎవరైన అభ్యంతరమును వ్యక్తపర్చినప్పుడు అతని ముఖంలో క్రోదం కనిపించేది. ఈ విషయాలు రజా సలీంలో నరనరాలలో ఖిలాఫత్ పట్ల గల అభిమానంనకు బహిరంగ నిదర్శనా లిస్తున్నాయి. ఖిలాఫత్ పట్ల అతనికి గల అభిమానంనకు మరో నిదర్శనం ఏమిటనగా జుమా ప్రసంగాలను గూర్చి ఏదేని విషయంను ప్రశ్నించినచో అందుకు తగిన చాలా విషయాలను తెలుపేవాడు. జుమా ప్రసంగాలను చాలా శ్రద్ధతో వినేవాడు. ప్రచారం పట్ల చాలా ఆసక్తి గలదు. సామాజిక మాధ్యమాల ద్వారా అహ్మదియేతరులకు ప్రచారం చేసేవాడు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో అహ్మదియేతరుల ప్రశ్నలకు ఆధారాలతో సమాధానం ఇచ్చేవాడు.

మరల తన తోటి విద్యార్థి ఈ విధముగా వ్రాసెను, నేను బెల్జియం జమాఅత్ నుండి వచ్చాను. వారంతరమున నేను ఇంటికి వెళ్లలేనని రజా సలీంకు తెలుసు అందుకే ప్రతి వారంతం ఇంటి భోజనం కోసం నన్ను వారి ఇంటికి తీసుక వెళ్లేవాడు. అదే విధముగా ఆంగ్లములో నేను చాలా వెనుకబడి యున్నందున పరీక్షలకు సిద్ధమవుటలో నాకు ఆంగ్లములో సహాయం అందించే వాడు.

అదే విధముగా మరో సహ విద్యార్థి షహ్ జీబ్ అతర్ ఇట్లు వ్రాసిరి: రజా సలీం చాలా మృదు స్వభావం గల వ్యక్తి, అందరితో చాలా సంతోషంగా కలిసేవాడు. ఎల్లప్పుడు ఇతరులకు సహాయం చేయుటకు సిద్ధముగా ఉండేవాడు. మమ్ములను తాత్కలికంగా బోధించుటకు ఇతర ప్రాంతాలకు పంపినప్పుడు రహదారిలో మేము పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసాము. ఆ సమయంలో ఇద్దరు క్రైస్తవులు పరిచితులైరి, రజా సలీం వారికి చాలా చక్కగా జమాఅత్ సందేశం అందించెను. రజా సలీంకు చాలా విజ్ఞానం గలదు. అంతకు మించిన ప్రచార ఆసక్తి కూడ కలదు. ఎప్పుడు కూడ కోపంగా మాట్లాడే వాడు కాదు. యువకులను అందరిని ప్రోగు చేసి ఇతర కార్యక్రమాలను కూడ ఏర్పాటు చేసేవాడు. నాకు గుర్తున్న మరో విషయం ఏమిటనగా 2014లో వఖ్ఫే ఆర్జికి వెళ్లినప్పుడు అచట మేము పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసాము. కొద్ది సమయంలోనే మా వద్దకు బ్రిటేయిన్ ఫస్ట్ వారు వచ్చిరి. వారు ఇస్లాంకు వ్యతిరేకులు, వారు వచ్చిరావడంతోనే కోపంతో ప్రశ్నించడం ప్రారంభించిరి. కాని రజా సలీం వారి ప్రశ్నలకు చాలా ఓర్పుతో సమాధానం ఇచ్చెను. చివరికి అహ్మదీయులు ఉగ్ర సంస్థలతో సంబంధము లేని వారని గ్రహించి వెనుతిరిగి వెళ్లిరి.

అదే విధముగా జామియాకు చెందిన మరో విద్యార్థి జాఫర్ ఇట్లు తెలుపెను: తరగతి గదిలో నేను రజా సలీం ప్రక్కనే కూర్చునే వాడిని. ఒక రోజు జాఫర్ మనము చాలా సమయంను వృధా చేస్తున్నాము, మనము ఈ సమయంను కూడ సద్వినియోగ పర్చుకోవాలని బోర్డు మార్కర్ తీసుకొని కాల పట్టికను రూపొందించ సాగెను. ఖాళీ సమయాన్ని సూచిస్తూ ఈ సమయాన్ని కాపాడుటకై ఏదో ఒక పని చేయాలని చెప్పేవాడు.

అదే విధముగా ఖాళీ సమయంలో ఉపాధ్యాయులతో కూర్చొని అనేక విషయాలను నేర్చుకునే వాడు. మరల ఈ విద్యార్థియే కంటికి గాయమైనదని నేను ముందు తెల్పినట్లు ఇట్లు తెల్పెను. నాకు గాయమైనప్పుడు జాఫర్ క్రిందికి చేరుకోగానే ముందుగా మనము హాస్పెటల్‌కు వెళ్లి సరైన చికిత్స చేయించుకోవాలని చివరి క్షణం వరకు అనేవాడు. పర్వతం నుండి క్రిందికి వస్తున్నప్పుడు నా కాలు జారినచో జాఫర్ చాలా జాగ్రతగా నడువుమని అనేవాడు. గత సంవత్సరము హైకింగ్‌కు వెళ్లినప్పుడు కూడ నాకు శ్వాసకోశ ఇబ్బంది కల్గినది, అప్పుడు పదే పదే నా పరిస్థితిని అడిగి తెలుసుకునే వాడు పైగా నాకు ధైర్యాన్ని కూడ ఇచ్చేవాడు. కాని తానొకటి తలచినచో దైవం ఒకటి తలచుననే విషయంను గ్రహించలేకుంటిమి. వారంతం ముగిసిన తరువాత వచ్చేటప్పుడు జమాఅత్‌పై చేయు అపవాదులన్నింటిని గుర్తు చేసుకొని వచ్చేవాడు. ఉపాధ్యాయులతో వాటికి సమాధానాలను అడిగి తెలుసుకునే వాడు.

అదే విధముగా మరో జామియా విద్యార్థి హాఫిజ్ త్వాహ్ గారిట్లు వ్రాసిరి: ఖిలాఫత్ ప్రియుడు. వర్తమాన ఖలీఫ పట్ల చాలా అభిమానంను కల్గినవాడు. ఏ ఒక్కరి నోటి గుండా ఖిలాపత్ మరియు జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకంగా వినేవాడు కాదు. ఒకసారి జమాఅత్ నుండి దూరమైన ఒక వ్యక్తి నోటి వెంట ఖిలాఫత్ గూర్చి ఏదో మాట విన్నందుకు నేను మీ ఏ విషయాన్ని అయిన వింటాను కాని ఖిలాపత్‌కు వ్యతిరేకంగా ఒక్క పదము కూడ వినలేను అని వారికి సమాధానం ఇచ్చెను.

మరొక విద్యార్థి దానియాల్ ఇట్లు వ్రాసిరి: గత సంవత్సరము హైకింగ్ తరువాత మేమందరం రాబోవు సంవత్సరపు హైకింగ్ కోసం హాఫిజ్ ఏజాజ్ గారి వద్ద కోచింగ్ తీసుకొంటున్నప్పుడు రజా సలీం చాలా సంతోషంను వ్యక్త పర్చెను. ఫోన్ ద్వారా వీడియో రూపొందించి మిత్రులకు పంపేవాడు. అందరిని సంతోష పర్చేవాడు. సమయంను వృధా చేయకూడదని ప్రయత్నించే వాడు. ప్రతి సంవత్సరము ఏదో ఒక క్రొత్త పుస్తమును పఠించే వాడు. తహజ్జుద్ సల్పుటకు ఎల్లవేళల ప్రయత్నించే వాడు. తన మిత్రులను కూడ తహజ్జుద్ సల్పమని ప్రోత్సహించే వాడు. ఒకవేళ మిత్రులు నిద్రించు చున్నచో వారిని మేలు కొల్పేవాడు. జామియా విద్యానంతరం ప్రాపంచిక విజ్ఞానాన్ని సేకరించే వాడు. వర్తమాన విషయాలతో పాటు కావ్యంలో కూడ ప్రావీణ్యం గలదు. అందులో పాలు పంచుకునే వాడు.

మొత్తానికి చాలా విషయాలను అనేకులు నాకు వ్రాసిరి, అల్లాహ్ తాలా క్రీ॥శే॥లకు ఉన్నత స్థాయిని కల్పించును గాకా!, తన ప్రీతి పాత్రుల వద్ద స్థానమిచ్చు గాకా!, ఆ యువకుడు జామియా పూర్తి చేయక ముందే ఒక మురబ్బి, ఒక ముబల్లిఘ్. ఖిలాఫత్ పట్ల చాలా పౌరుషం గలవాడు. అల్లాహ్ తాలా ప్రపంచములో ఉన్న జామియా విద్యార్థులందరికి స్వచ్ఛత, ప్రేమానురాగాలలో వృద్ధి చెందుతూ తమ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును కల్పించు గాకా!. చిరంజీవుని మిత్రులు కేవలం అతని విశిష్టతలను పేర్కొను వారే గాకుండా ఆ విశిష్టతలను తమలో కల్పించుకొని ధార్మిక సేవకు ఉపయోగిస్తూ మిత్రుడి హక్కును చెల్లించగలరు. నాకు మరియు ఇక ముందు రాబోవు ఖలీఫాలకు కూడ సహాయం అందించు వారిని, కలం ద్వారా సహకరించు వారిని అధికంగా అందించును గాకా! అల్లాహ్ తాలా వారి తల్లిదండ్రులకు, సోదర సోదరిమణులకు మనశ్శాంతిని కల్గించును గాకా! అల్లాహ్ తాలా తన ప్రీతికనుగుణంగా వారిని నడిపించును గాకా!, వారు ప్రదర్శించిన సహనంపై ఎల్లప్పుడు ఉందురు గాకా! అల్లాహ్ తాలా అనుగ్రహములను పొందువారగుదురు గాకా! ఇక ముందు అన్నిరకాల కష్టాల నుండి, ఇబ్బందుల నుండి వారిని రక్షించును గాకా!, జుమా నమాజ్ తరువాత ప్రత్యక్ష జనాజ నమాజ్ చదువించెదను. నేను బయట నమాజ్ చదువించెదను, మీరు ఇక్కడే వరుసలను సవరించు కొనుము.

☸☸☸☸☸

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 20 OCT 2016 Issue No.33

**MANAGER**
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


## మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి వ్యక్తిత్వంలో నేను గుర్తించలేని ఏదో ప్రత్యేక స్వభావం గలదు. అది వారిలో కాకుండ మరెవరిలో ఇంతవరకు కనిపించలేదు.

ఆగష్టు 28, 2016 న జర్మని దేశపు ఫ్లూంగ్‌స్టాడ్ట్ పట్టణములో మస్జిద్ శంకుస్థాపనకార్యక్రమములో హుజూర్ అన్వర్ చేసిన ప్రసంగం

తేది ఆగష్టు 28, 2016 న జర్మని దేశపు ఫ్లూంగ్‌స్టాడ్ట్ పట్టణములో అహ్మదియ్య మస్జిద్ నిర్మాణం కొరకు పునాది కార్యక్రమమునకు విచ్చేసిన అతిథులందరు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భమును పురస్కరించుకొని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ చేసిన ప్రసంగం అతిథులపై చాలా ప్రభావంను చూపింది. అతిథులు ఈ విషయాన్ని వెల్లడించలేక ఉండలేక పోయారు. ఫ్లూంగ్‌స్టాడ్ట్ పట్టణ పూర్వపు మేయర్ హొూస్ట్ బేయర్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి:

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారిని కలవడం నాకు చాలా ఆనందముగా నున్నది. మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి మాట్లడే ప్రతి మాట వారి హృదయం నుండి వెలువడుతు నా హృదయం వరకు చేరుకున్నది. పై పైనే మాట్లాడడం లేదని వారి మాటల ద్వారా స్పష్టముగా అర్దమవుతున్నది. వారు ప్రస్తావించిన ప్రతి విషయం వాస్తవికతను, సత్యతను కల్గి యున్నది. నేటి కార్యక్రమ ప్రామాణికం చాలా ఉన్నతమైన స్థాయిలో గలదు.

ఫ్లూంగ్‌స్టాడ్ట్ పట్టణ ప్రస్థుత మేయర్ పాట్రిక్ కోచ్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి:

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారితో సంభాషించే అవకాశం నాకు లభించినది. ఖలీఫా గారు చాలా ప్రేమ స్వరూపం గల వారు, శాంతి స్వభావ మానవులు. మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి స్థానం చాలా వైభోపేతమైనది. వారు మా ఈ చిన్న పట్టణానికి వచ్చేయడం. వారిని కలవడం, వారితో విందు ఆస్వాదించడం నాకొక అరుదైన గౌరవం లభించినట్లుగా భావిస్తున్నాను. ఖలీఫా గారితో చర్చించడం వలన నా విజ్ఞానం వృద్ది చెందినది. ఖలీఫా ఎలా ఎన్నుకోబడుతాడని నేను వారిని ప్రశ్నించగా వారు చాలా మృదుస్వభావంతో నా ప్రశ్నకు సమాధానం నిచ్చిరి.

మరొక అతిథి తమ అభిప్రాయంను ఇట్లు తెల్పిరి:

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి చాలా గౌరవ ప్రదనీయులు, ఇతరులను తమ వైపు ఆకర్షించుకునే స్వభావం గలవారు. కల్పితం వారిలో ఏమాత్రం కనిపించదు. దృఢమైన విశ్వాసమే వారిలో మనకు కనిపిస్తుంది. చర్చిలలో నామ మాత్రముగా ప్రార్ధనలు జరుగుతున్నాయి కాని వాటిపై ఇంతటి దృఢ విశ్వాసం ఎవరికి లేదు. కాని మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారిలో ప్రార్ధనలపై పూర్తి దృఢ విశ్వాసం, నమ్మకం మనకు కొట్టొచ్చినట్లు కనిపించును. ఈ విషయమును నేను అనుభూతి చెందాను.

మరొక అతిథురాలైన హస్సి గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి,

ఇస్లాం ప్రేమానురాగాలను పెంచుతు సోదర భావంతో జీవనాన్ని కొనసాగించాలని ఆదేశిస్తుందనే విషయాన్ని తెలుసుకొని నేను చాలా ఆనందించాను. నేను ఈ పట్టణ కార్యనిర్వాహక వర్గములో చాలా కాలము వరకు సేవలందించాను. ప్రజలు ప్రేమానురాగాలతో, సోదర భావంతో పరస్పరం మెలగాలని గత 25 సంవత్సరాలుగా నేను ప్రయత్నం చేస్తున్నాను, కాని నేడు ఇస్లాం ఏవిధముగానైతే వివిధ జాతుల, ధర్మాల వారిని ఒకే వేదిక పైకి తీసుకవచ్చి విజయం సాధించినట్లు నేను ఏనాడు విజయం సాధించలేదు.

వర్తమాన ఖలీఫా గారి వినమ్రత, మృదు స్వభావం తేటతెల్లగా కనిపిస్తుంది. మానవ జాతి కొరకు వారిలో గల ప్రేమ, సేవా దృక్పధం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. నేటి కార్యక్రమము తరువాత నుండి మన భవిష్యత్తు ఎల్లప్పుడు శాంతియుతముగా, ప్రేమ పూర్వకంగా, సోదర భావంతో ఉంటుందని నేను ఆశిస్తున్నాను.

సిటి కౌన్సిల్‌కు చెందిన మరో అతిథురాలు బ్రిగిట్టె సచిబీ ఎడిలీమాన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి.

వర్తమాన ఖలీఫా గారు శాంతి సందేశమునిస్తు సామారస్యమును వ్యాపింపజేసిరి. అంతేగాకా రక్తపాతంను సృష్టించుటకు ఏ ధర్మము కూడ, ప్రత్యేకించి ఇస్లాం ధర్మము అనుమతి నివ్వలేదని వర్తమాన ఖలీఫా గారు తెలిపిరి. ఇస్లాం ధర్మములో గల ప్రేమానురాగాల బోధనలు నన్ను ఎంతో విశ్మయురాలిని చేసింది. అందరు శాంతియుతంగా, సోదరభావంతో జీవనం కొనసాగించాలని వర్తమాన ఖలీఫా గారు పదే పదే ప్రోత్సాహించడం నన్ను చాలా ప్రభావితురాలిని చేసింది.

మరొక అతిథి తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి.

వర్తమాన ఖలీఫా గారి ప్రసంగం పవిత్ర ఖుర్ఆన్ యొక్క పవిత్రతకు నిలువుటద్దంగా మరియు ఉగ్రవాద చర్యలను ఖండించినట్లుగా గలదు. నేను ఎలాంటి వైభవోపేతమైన వ్యక్తిని ఇంత వరకు చూడలేదు. కాని ఖలీఫా గారి వ్యక్తిత్వంలో నాకు ఇస్లాం యొక్క సజీవ రూపం కనిపిస్తుంది.

మరో అతిథి తమ అభిప్రాయమును ఇలా వెల్లడించిరి:

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి శాంతియుతమైన ఇస్లాం బోధనలను మనకు పరిచయం చేస్తు, మనపై గల సాటి మానవుల హక్కులను గుర్తు చేస్తు, వాటిని నెరవేర్చుటకై మనలో ప్రేరణను కల్పించుతు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించిరి. ఖలీఫా గారి వ్యక్తిత్వం నుండి ఒక తేజస్సు వెలువడడంను నేను ఆస్వాదించాను.

మరొక క్రైస్తవ అతిథి తమ అభిప్రాయంను ఇట్లు వెల్లడించిరి.

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి దృఢ సంకల్పం గలవారు, ప్రపంచమునకు దిశానిర్దేశం చేయగల దూరదృష్టి, శక్తి సామర్ధ్యం గలవారు. నేను పోప్‌ను చాలా గౌరవిస్తాను, కాని మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి వ్యక్తిత్వంలో నేను గుర్తించలేని ఏదో ప్రత్యేక స్వభావం గలదు. అది వారిలో కాకుండ మరెవరిలో ఇంతవరకు కనిపించలేదు.

300 వందల కిలో మీటర్ల దూరమైన స్టుట్ గార్ట్ పట్టణం నుంచి ప్రయాణించి ఒక నవ యువకుడు ఈ కార్యక్రమములో పాల్గొనెను. ఆ నవయువకుడు తన అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చెను.

మసీహ్ మౌవూద్ గారి ఉత్తరాధికారి వయస్కులు మరియు ప్రయాణం వలన అలసిపోయినను చాలా సమయస్పూర్తితో, ప్రేమ పదజాలంతో ప్రసంగించిరి. అంతేగాకా తమ కన్న ముందు ఉపన్యసించిన వక్తల విషయాలను కూడ వారు తమ ప్రసంగంలో చర్చించిరి. వారు ఇలా తమ కన్న ముందు ఉపన్యసించిన వారి విషయాలను సవరిస్తు విశాలమైన మస్జిద్‌లు ఉగ్రవాద ప్రోత్సహానికి చిహ్నాలు కావు, ఎంత విశాలంగా మస్జిద్‌ను నిర్మించుకొంటే సమాజంలో అంత ఎక్కువగా ప్రేమానురాగాలు, శాంతియుత వాతవరణం ఏర్పడుతుందని ప్రసంగించిన విధానం నన్ను ఆకట్టుకొంది.

మరొక అతిథి తన మనోభావాలను ఈ విధముగా వ్యక్త పర్చెను.

వర్తమాన ఖలీఫా గారి వ్యక్తిత్వం సానుభూతి పరమైనదిగా, విశాల హృదయ మయమైనట్లుగా అనిపిస్తుంది. వారి స్వభావంలో దూరదృష్టి, అభిమానం రెండు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఈ రెండు విషయాలపై జమాఅత్ అహ్మదియ్య నిలకడగా ఉన్నదని నేను భావిస్తున్నాను.

మరొక అతిథి ఇట్లనిరి: ఈ సందర్భముగా నన్ను ప్రభావితం చేసిన ఆంశమేమనగా, జమాఅత్‌లో ఖలీఫా గారికి అత్యంత అరుదైన గౌరవస్థానం ఉన్న కూడ వారు పునాది రాయి వేస్తున్న సమయంలో ప్రజల పట్ల ఎంతో ఆప్యాయత, అనురాగమును ప్రదర్శించిరి.

మరొక క్రైస్తవ అతిథురాలు ఇట్లు తెల్పిరి: ఈ మస్జిద్ కేవలం మీకు మాత్రమే ప్రయోజనం కల్పించకుండా, మన అందరిని పరస్పరం కలుసుకొనునట్లు చేస్తున్నది. కావున మనము ఐక్యమత్యమును ప్రదర్శించవలెను.






Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz